## ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

- డిఎస్పీ రెహమాన్ - మతపెద్దలతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసిన వన్ టౌన్ పోలీసులు



2 లో..

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం 12, జూన్ 2024




# సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరాలి





-అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి
- ప్రజల ఆశలను వమ్ము చేయకూడదు
-నియోగకవర్గాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
-అర్హులైన వారికీ పింఛన్లు అందేలా చూడాలి
-మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు
- మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి

2 లో..




భద్రాద్రి కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) - ప్రజలంటేనే ప్రభుత్వమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గం లోని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.





## అమ్మ ఆదర్శ పాఠశాలలే తమ ధ్యేయం

-గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన మంచినీరు అందించాలి
- ధరణి సమస్యల ప్రక్షాళన వైపు అడుగులు వేస్తున్నాం
- గ్లోబల్ ప్రచారాన్ని మానుకోండి.



2 లో..

# సమస్యలతో స్వాగతం పలుకుతున్న సర్కార్ బడులు

- నేటి నుంచి మోగనున్న బడి గంట
- ముగిసిన వేసవి సెలవులు
- నేటి నుంచి తెరుచుకోనున్న పాఠశాలలు
- నత్తనడకన మన ఊరు-మన బడి పనులు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- వేసవి సెలవులు ముగియడంతో చంద్రుగొండ మండల వ్యాప్తంగా బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. చిన్నారులు ఆటలకు స్వస్తి పలికి పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల, గిరిజన ఆశ్రమం పాఠశాల, అలాగే అన్ని గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఇచ్చారు.



2 లో..

# సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరాలి



మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజా పాలన సక్రమంగా పరిపాలించడానికి ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు నియోజకవర్గంలోని శాసనసభ్యులను సంప్రదించి నియోజకవర్గంలోని సమస్యలను తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు, ఆసరా పింఛన్లు అందేలా చూడాలని, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రామపంచాయతీలలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా రిపేర్లు ఉంటే సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి విధులు నిర్వహిస్తున్నారని, తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటికి మంచి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని, గిరిజన గ్రామాలలో నిర్మాణం చేపట్టే రోడ్లు ఫారెస్ట్ వారు అడ్డంకులు సృష్టిస్తే దానికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి అన్ని గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. భద్రాచలం కొత్తగూడెం డివిజన్లలో 30 శాతం కంటే ఎక్కువ నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులు త్వరగా పూర్తిచేసి పిల్లలకు ఇబ్బంది కలగకుండా పండుగ వాతావరణంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులను సంప్రదించి పాఠశాలలను ప్రారంభోత్సవం చేయాలని, అదే రోజు పిల్లలకు బుక్స్, యూనిఫామ్ మిగతా మెటీరియల్ అందజేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజక వర్గంలోని గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలను పిల్లలకు మొదటి విడతగా తెలుగు లో విద్యాబోధన ప్రారంభించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి రాష్ట్రంలో రూ 650 కోట్లు పైచిలుకు డబ్బులు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 80 శాతం వరకు పాఠశాలలు పూర్తయ్యాయని, వారం రోజుల్లో అన్ని పాఠశాలలు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, తెలంగాణ రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి స్కూల్స్ తో పాటు కాలేజీల నిర్మాణం కూడా చేపట్టామన్నారు. ఎటువంటి అవతవకలు జరగకుండా ధరణి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముఖ్యంగా గిరిజన గ్రామాలలోని రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని ధరణి ఆన్లైన్ ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వస్తే తప్పనిసరిగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ధరణి లోపాలు సరిదిద్ది యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లో పరిష్కరిస్తామని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో కొన్ని గ్రామాలలో ముఖ్యంగా చేతకొండ, రేగళ్ల ,పాల్వంచ లలో వేల ఎకరాలు భూములకు ఆన్లైన్ ప్రక్రియలలో సమస్యలు వస్తున్నాయని తన దృష్టికి వచ్చిందని, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఒక వారం రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున వైద్యం పరంగా మారుమూల గిరిజన గ్రామాలలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీహెచ్సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మారుమూల గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా అంబులెన్స్లను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది స్థానికంగా ఉండేలా సంబంధిత వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రిమోట్ ఏరియాలలో నియోజకవర్గాలలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పీవో, ఆర్డీవోలు జిల్లా అధికారులు అన్ని ఆసుపత్రులను తనిఖీ చేయాలని, అన్ని ఆసుపత్రులలో సిబ్బంది అందరూ ఉండేలా చూడాలని ఏదైనా గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం అసంపూర్తిగా ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో ఎక్కువ శాతం గిరిజన గ్రామాలలో త్రి ఫేస్ కరెంటు సరిగా లేదని దానికి సంబంధించిన సర్వే చేపట్టి ప్రతిపాదనలను సమర్పించాలని అలాగే వైరా నియోజకవర్గంలో ఎక్కువ శాతం గిరిజనులు నివసించే గ్రామాలు ఎక్కువగా ఉన్నందు న ఫారెస్ట్ వారు అడ్డంకి లేకుండా చేసి వ్యవసాయ భూములకు కరెంటు, బోర్లు వేయించాలన్నారు. జిల్లాలోని రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఆగస్టు సెప్టెంబర్ మాసం వరకు ఎరువులు సిద్ధంగా ఉంచి రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీలోగా రైతులందరికీ రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రుణమాఫీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే ప్రభుత్వ భూములు గానీ ప్రజలకు సంబంధించిన పట్టా భూములు గాని ఎవరైనా కబ్జా చేసినట్లు తన దృష్టికి వస్తే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, జెసి వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలే తమ ధ్యేయం

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– అమ్మ ఆదర్శ పాఠశాలలే తమ ధ్యేయమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పేదవాడి ప్రభుత్వం వచ్చినాకా ఈ నెల 12 వ తేదిన మొదటి సారిగ పాఠశాలలు తెరిచే సమయం వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తిర్చిద్దిదే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని విద్యార్థులకు తెలుగు మీడియంతో పాటు రాబోయే రోజుల్లో ఇంగ్లీష్ మీడియన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ 650 కోట్ల వ్యయంతో అమ్మ ఆదర్శ పాఠశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కూడా సమకూర్చిందన్నారు. సుమారు 80 శాతం పాఠశాలల నిర్మాణాలను కూడా పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధికారులను అడిగి తెలుసుకున్నామని, గత ప్రభుత్వం పాఠశాలల నిర్మాణంలో చేపట్టిన లోటుపాట్లను పునరావృతం కాకుండా పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పేదవారు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా కళాశాలలో కూడా ప్రైవేటు కళాశాలలకు దీటుగా నిర్మాణాలు చేపట్టి కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమానికి సుమారు రూ 39 వేలకోట్ల వ్యయంతో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన మంచినీటి సమస్యను తీర్చలేకపోయిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన మంచినీరు ప్రజలకు ఏ విధంగా అందించాలో ఈ సమీక్ష సమావేశంలో వాటి పరిష్కారం కోసం చర్చించామన్నారు. ధరణిలో ఏర్పడిన సమస్యలను కూడా ఈ సమీక్ష సమావేశంలో చర్చించామన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న అప్లికేషన్స్ వాటన్నిటినీ రాబోయే కొద్ది రోజుల్లో ప్రభుత్వం ఏర్పడ్డాక స్పెషల్ డ్రైవ్ పేరుతో ధరణి సమస్యల పరిష్కారం కోసం సుమారు 2 లక్షల 45 వేల అప్లికేషన్లను ఈ ప్రభుత్వం స్వీకరించిందని, ఎలక్షన్ కోడ్ సమయంలో సుమారు 1లక్ష అప్లికేషన్లను పరిష్కరించామని ఎలక్షన్ కోడ్ అనంతరం సుమారు 1లక్షా 10వేల అప్లికేషన్లు స్వీకరించామని, మరలా తిరిగి 2 లక్షల 55 వేల పైచిలుకు అప్లికేషన్లను తీసుకున్నామని వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ధరణి సమస్యల పై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించామని యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ధరణిలో ఉన్న పెండింగ్ అప్లికేషన్లను పరిష్కరిస్తూనే ధరణిలో ఉన్న లోపాలను అతి కొద్ది రోజుల్లో వాటిని సరిదిద్ది, సవరించడానికి కమిటీని కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రైతుల పట్ల వివక్ష చూపుతూ ప్రభుత్వం రైతులని పట్టించుకోవడం లేదని, విత్తనాలను ఇవ్వడం లేదంటూ ఏదైతే గ్లోబల్ ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నమన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారున్నారని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో రైతులకు నెంబర్ వన్ విత్తనాలను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. నేరుగా రైతుల వద్ద నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఆగస్టు 15తేదీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ దిశగా కూడా అడుగులు వేస్తున్నామని వీటిపై పూర్తిస్థాయిలో నివేదికను కూడా ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు తప్ప అంటూ చేస్తున్న ప్రచారం తప్పుడు ప్రచారం అన్నారు. గత ప్రభుత్వంలోనే ఇలాంటి కరెంటు కోతలు సంభవించాయని ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా కూడా కరెంటు కొత లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, జెసి వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో స్వాగతం పలుకుతున్న సర్కార్ బడులు



ఇంతవరకు బాగానే ఉన్న వేసవి సెలవులు తర్వాత 51 రోజులకు పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా తయారైంది. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏ పాఠశాలలో కూడా స్లీపర్స్ లేకపోవడంతో పాఠశాల పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా మారాయి. పాఠశాల గదులు పరిసర ప్రాంతాలు చెత్తతో దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి పాఠశాలలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. దీంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలల వరకు మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్తున్న అధికారులు వాటిని ఆచరణలో చూపకపోవడంపై గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 2726 మందికి ఏకరూప దుస్తులను, పాఠ్యపుస్తకాలను, పాఠశాలకు అందజేశారు.

**– తూ...తూ..మంత్రంగా బడిబాట**

ఈ నెల 3 నుంచి జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అధికారులు తూతూ మంత్రంగా చేపట్టారు. బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు పర్యటించి, విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చేర్పించే విధంగా అవగాహన కల్పించారు. ఆంగ్ల మాధ్యమంలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామని వివరిస్తూ పిల్లలను పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ప్రతీ పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలకు తక్కువ కాకుండా ఉండే విధంగా చర్యలను చేపట్టారు.

**– నత్తనడకన మన ఊరు–మన బడి..**

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపొందించాలని, విద్యా ప్రమాణాలు కూడా అదే రీతిలో మెరుగుపర్చాలనే ఉద్దేశంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు– మన బడి పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది. బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అయినప్పటికీ మండలంలో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాలల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మండల వ్యాప్తంగా మన ఊరు మనబడి కింద 10 పాఠశాలలను ఎంపిక చేయగా అందులో రెండు ప్రారంభం కాగా మిగతా ఎనిమిది పాఠశాలల్లో పనులు మందకొడిగా చేపట్టడంతో ఎక్కడి పనులు అక్కడే అనే విధంగా అసంతృప్తిగా నిలిచిపోయాయి. అలాగే ఇటీవల అధికారం చేపట్టిన కొత్త ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మండలంలో 21 పాఠశాలలను ఎంపిక చేసి ఏప్రిల్ 20న పనులు ప్రారంభించారు. పనుల ప్రారంభం నుంచే ఎన్నికల కోడ్ అమలు కావడంతో ఆ పనులు కూడా నిలిచిపోయాయి. ముఖ్యంగా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్లు, మరుగుదొడ్లు, లేకపోవడం అలాగే విద్యార్థులు తాగేందుకు సరైన డ్రింకింగ్ వాటర్, లేకపోవడం, విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు డైనింగ్ హాల్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 2024–2025 విద్యాసంవత్సరంలోనూ విద్యార్థులకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది.

## ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)– ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని డిఎస్పీ రెహమాన్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలతో కొత్తగూడెం 1టౌన్ పోలీసులు పీస్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ కరుణాకర్,ఎస్సైలు రవి,విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి కాపాడండి

**- గ్రామ సభలో గ్రామస్తులు ఆవేదన**
**- పరిష్కారం దిశగా అడుగులు వేస్తాం ఎంపీడీవో బి అశోక్**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – చంద్రుగొండ గ్రామపంచాయతీలో కోతులు రోజురోజుకు పెరిగి పోతూ గ్రామస్తులపై దాడులు చేస్తున్నాయని వాటి బెడద నుంచి గ్రామాన్ని గ్రామస్తులను కాపాడాలని గ్రామస్తులు వేడుకున్నారు. మంగళవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో బి అశోక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పలు సమస్యలు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... చంద్రుగొండ గ్రామపంచాయతీలో రోజురోజుకు కోతుల సంతతి పెరగడంతో గ్రామస్తులు హడలెత్తి పోతున్నారు. వాటి ఆహారం కోసం వృద్ధులు, మహిళలు, చిన్నారులపై దాడులు చేసి వారి చేతుల్లో ఉన్న వస్తువులను సైతం లాక్కుని వెళ్తున్నాయి. అలాగే కొన్ని సందర్భాల్లో కోతులు దాడులు చేయడంతో ఎంతో మంది కోతులు బారిన పడి గాయాల పాలవుతున్నారు. అలాగే ఇళ్లల్లో సైతం గుంపులు గుంపులుగా దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. ఇలా ప్రతి చోట నిత్యం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కలగజేసుకొని వాటి నుంచి కాపాడాలని వేడుకున్నారు. అలాగే జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ వెలకకపోవడంతో రాత్రుల సమయంలో పాదచారులు, సైక్లిస్టులు, ప్రమాదాలకు గురవుతున్నారని. వెంటనే సమస్యను హైవే అధికారులకు తెలియజేసి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చాలావరకు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్లు గోతులు మయంగా మారాయని దీంతో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు, తీసుకెళ్ళేందుకు ఇబ్బందికరంగా మారిందని. పంచాయతీ నిధుల ద్వారా తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని కోరారు. వీటన్నిటిని విన్న స్పెషల్ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు (బాబు), పంచాయతీ కార్యదర్శి కే ఉపేందర్, గ్రామస్తులు వారాధి సత్యనారాయణ, పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, చాపల మడుగు వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, బుంగ శీను, ఎస్.కె అన్వర్, కడియాల పుల్లయ్య, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగొర్ల రాధయ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు



దమ్మపేట, సూర్య ( మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ ప్రముఖ మండల నాయకుడు, యాదవుల కుల సంఘం నేత, ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాధయ్య ) దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రాదయ్య స్నేహితులు, పార్టీ కార్యకర్తలు, పెళ్లిరోజు జరుపుకుంటున్న రాదయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ దంపతులు ఆయురారోగ్యాలతో, జీవితాన్ని గడపాలని, నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

## మహబూబాబాద్ జిల్లాలో అకారణంగా ఎఈఓల సస్పెండ్

**–సమగ్రవిచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలి**
**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎడిఏకి ఏఈఓల వినతి**

చుంచుపల్లి, సూర్య (మేజర్యూస్) మహబూబాబాద్ జిల్లాలో అకారణంగా ఏఈఓలను సస్పెండ్ చేయడం అన్యాయమని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి నిజమైన బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఈఓలు జిల్లా ఎడిఎకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి ఉత్తర్వుల మేరకు జీలుగ విత్తనాల పంపిణికి సంబంధించి తొర్రూర్ మండలంలోని ముగ్గురు ఏఈఓలను అకారణంగా సస్పెండ్ చేశారన్నారు. మండల వ్యవసాయ అధికారి మంజూరు చేయవలసిన జీలుగు పర్మిట్లను సక్రమంగా మంజూరు చేయక ఎంఎఓ లాగిన్ ఐడి, పాస్వార్డను విత్తన వ్యాపారులకు ఇవ్వడం వల్ల జరిగిన అక్రమాలను ఏఈఓలను బాధ్యులను సస్పెండ్ చేయడం రాష్ట్రంలోని ఏఈఓలందరిని కలవరానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, యానంబైలు, బంగారుచెలక, జూలూరుపాడు, సీతంపేట, కాకర్ల, కరకగూడెం, పాపకొల్లు, పాల్వంచ మండలాల ఏఈఓలు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ సర్వే



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) – అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి సద్గుర్తి కృష్ణ చైతన్య , ఎం పి ఓ భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి నల్ల కలెక్షన్ ఉన్నాయా లేదా తెలుసుకొని, నల్ల కనెక్షన్ వారి యొక్క ఆధార్, మొబైల్ నెంబర్ లను ఆన్లైన్ కార్యక్రమం నిర్వహించారు.

## అంగన్వాడి బడిబాట - చిన్నారుల జీవితానాకీ పూలబాట

**- కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**





కొత్తగూడెం అర్బన్ సూర్య (మేజర్ న్యూస్) – అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాటని స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి తెలిపారు. మంగళవారం 35 వార్డులో కూలిలైన్ సెక్టార్లోనీ గాజులరాజంబస్తి 8 రామ టాకీస్ 2 సెంటర్ల ఆధ్వర్యంలో జరిగిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో చిన్నారులు, తల్లులు, పెద్దలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బండారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలు లోపు బడి బయట పిల్లల్ని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని బండారి కోరారు. అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు మానసిక శరీరకవృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్యపరీక్షలు, పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్యా సామూహిక అక్షర అభ్యాసాలు, పాలు గుడ్డు, ఒక పూట సంపూర్ణ ఆహారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద అంగన్వాడి టీచర్లు సుభద్రా, జ్యోతి ఆయాలు కౌసల్య, దేవి, పిల్లల తల్లులు, బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి..

**-డ్రై డే కార్యక్రమాన్ని తనిఖీ చేసిన**
**-ఎర్రగుంట పీహెచ్సీ వైద్యాధికారి కె ప్రియాంక..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– వర్షాకాలం దృశ్య ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె ప్రియాంక సూచించారు. మండలంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమాన్ని ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, మురుగునీరు నిల్వ ఉండటం వలన ప్రాణాంతకమైన విష జ్వరాలు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిలవల్లో మలేరియా, డెంగు వంటి విష జ్వరాలను కలిగించే దోమలు వృద్ధి చెందుతాయని వాటికి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జ్వరం ఉంటే ప్రభుత్వ వైద్యశాలలో రక్తపరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు మేరకు ఔషధాలు వాడాలని, వర్షాకాలం దృశ్య కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భుజించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరికి వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, కృష్ణయ్య, శారారాణి, రాందాస్, జ్యోతి, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ధర్నా



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – గత ఐదు సంవత్సరాలుగా సిఎస్పి బస్ లోని దేవులపల్లి యాకయ్య నగర్, సున్నం రాజయ్య నగర్ లలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు త్రాగునీరు అందించడంలో మండల అధికారులు విఫలం చెందారని, గత ఐదు సంవత్సరాలుగా మండల పరిషత్ సమావేశాలలో సైతం విజ్ఞప్తులు చేసుకున్న ఫలితం దక్కలేదని పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న త్రాగునీరు అందట్లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు గుడిసె వాసులతో ధర్నా నిర్వహించి మండల పరిషత్ సూపరిండెంట్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో నబి పాల్గొని మాట్లాడుతూ అనేక రోజులుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న గుడిసె వాసులకు త్రాగు నీరు కరెంటు, మౌలిక సదుపాయాలు లేవని ఇప్పటికైనా మండల అధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ లు మాట్లాడుతూ తిలక్ నగర్ పంచాయితీ లాల్ మహ్మద్ నగర్ లో సైతం త్రాగునీటి ఎద్దడి ఉన్నదని అన్నారు. ఈ ధర్నా లో దారావత్ రాందాస్, హుస్సేన్, వెంకన్న, వీరస్వామి, సుజాత, కౌసల్య, కోటమ్మ, నీలారాణి ,భవాని, హాబీబున్నిస, మలేఖా, రేష్మా జ్యోతి, నాగమణి, లక్ష్మీ, మంగ, కల్తి మహేశ్వరి ,ఆనంద్, ప్రసాద్, సరిత, సుగుణ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

**-ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత**



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్ )- పినపాక నియోజకవర్గం పరిధిలోని గిరిజన ఆదివాసి గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు)ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు అశ్వాపురం, పినపాక మండలాల్లోని ఆదివాసి గిరిజన గ్రామాలైన బుగ్గ, ఖమ్మం తోగు, బుడుగుల, రేగుల గండి, రాయన్నపేట, సర్వాయి గుంపు, పెద్దిపల్లి, విప్పల గుంపు, కుమ్మరి గుంపు, మనుబోతుల గూడెం, మామిళ్ళ వాయి, గుండ్ల సాగర్, బండ్ల గుంపు వెంకటాపురం,పిట్టతోగు, రేగళ్ల,సుందరయ్య నగర్, ఉమేష్ చంద్ర నగర్, ఎస్టి కాలనీ గుంపు,వేగులూరు, సీతా నగర్ తదితర ఆదివాసి గిరిజన గ్రామాలలో రహదారి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం లేక గిరిజనులు ఆదివాసీలు ఎంతగానో ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. రహదారి లేక ఈ వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని,కొన్ని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు కూడా లేవు, ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆదివాసీలు గిరిజనులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. ఎన్నికల కోడ్ కూడా ముగిసింది కనుక పైన తెలిపిన ఆదివాసి గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గిరిజన గూడేలలో ముందస్తు ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణతో పాటు ప్రభుత్వం ఉచిత దోమతెరల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని, మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో మెరుగైన వైద్యానికి ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఫ్ టియు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్, పలువురు ఆదివాసీలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈఓ గా బాధ్యతలు తీసుకున్న చంద్రశేఖర్

**-అభినందనలు ,శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మన్**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈఓ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కె కె.చంద్రశేఖర్ కు జడ్పీ చైర్మన్ కె.చంద్రశేఖర్ రావు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ సీఈఓ బదిలీపై వెళ్లిన కారణంగా డిప్యూటీ సీఈఓ కె.చంద్రశేఖర్‌కి ఇంచార్జ్ సీఈఓగా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. మంగళవారం జిల్లా పరిషత్ సీఈఓ గా కే.చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ వారి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన కే.చంద్రశేఖర్ పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణిడిపెండెంట్ లవయస్సు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు

**-సర్కులర్ జారీ చేసిన యాజమాన్యం.**
**-హర్షం వ్యక్తం చేసిన ఏఐటియుసినాయకులు.**



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- సింగరేణి డిపెండెంట్ వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచినట్లు సింగరేణి యాజమాన్యం సర్కులర్ జారీ చేయడం పట్ల ఏఐటియుసి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో మంగళవారం షిఫ్ట్ లో ఫిట్ మీటింగ్ ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడారు. సింగరేణిలో గతంలో డిపెండెంట్ ఉద్యోగం కోసం వయసు 35 సంవత్సరాలు ఉండేదని, ఏఐటియుసి ఇట్టి వయసు 40 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ యాజమాన్యం కు గత మూడు నెలల క్రితం గుర్తింపు సంఘంగా విజ్ఞప్తి చేయడం జరిగిందని, గతంలో ఇట్టి డిమాండ్‌ను యాజమాన్యం ఒప్పుకోవడం జరిగిందని, ఎన్నికల కోడ్ వలన ఇన్ని రోజులు ఆలస్యం జరిగిందన్నారు. దానిని అమలు చేసేందుకు యాజమాన్యం 40 సంవత్సరాలు డిపెండెంట్ ఉద్యోగం కోసం వయసు పెంపుదల చేసినట్లు గా సర్కులర్ ఈనెల 10న జారీ చేసిందన్నారు. కార్మిక సోదరులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన కృషిని గమనించాలన్నారు. వయస్సు పెంపుదల విషయంలో వర్కర్స్ యునియన్ గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య , జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ లకు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ సహాయ కార్యదర్శులు బానోత్ బాలాజీ, షెక్ సర్వర్, వర్క్మెన్ ఇన్స్పెక్టర్ జీఎ శ్రీనివాస్, సామల శ్రీనివాస్, వేంకపనరస్య, వేంగల రవి, కాలేపుల్లయ్య, బండి సీతారాములు, రామకృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దమ్మపేటలో బడి బాట కార్యక్రమం లో పాల్గొననున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరక్షరాస్యతను రూపుమాపే దిశలో పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఈనెల ఆరో తేదీ నుండి జరుగుతున్న బడిబాట కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10:30 గంటలకు జరిగే బడిబాట కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయంతో చేయాల్సిందిగా కోరారు.

# 4వ మహాసభను జయప్రదం చేయండి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 14న భారత కార్మిక సంఘాల సమాఖ్య ఇఫ్టూ టేకులపల్లి ఏరియా మహాసభ టేకులపల్లిలో నిర్వహించబడునని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు మంగళవారం తెలిపారు. ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి పాయం వెంకన్న, జిల్లా నాయకులు జరుపుల సుందర్ లు మాట్లాడారు. తమ సంఘం సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతుందని, వారి తరఫున నిజాయితీగా పనిచేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల పై జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలిచిందన్నారు. సింగరేణి హమాలి, ఆటో మోటార్స్ వర్కర్ల, గ్రామపంచాయతీ, మధ్యాహ్న బోజనం, ఆశ వర్కర్ల, అంగన్వాడి తదితర రంగాల కార్మికుల తరఫున నిరంత రం పోరాడుతున్నామన్నారు. ఈ మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు, ధనసరి భద్రం, కల్తీ వీరస్వామి, సైదులు, అన్వేష్, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)- ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని డిఎస్పీ రెహమాన్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలతో కొత్తగూడెం 1టౌన్ పోలీసులు పీస్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ కరుణాకర్,ఎస్సైలు రవి,విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రపుల్లారెడ్డి జీవిత సహచరి రాధక్కకు విప్లవ జోహార్లు - జె.సీతారామయ్య.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరి రాధక్క (86) బుధవారం సాయంత్రం హైదరాబాదులో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జె సీతారామయ్య ఇల్లందులోని ఐఎఫ్టియు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి రాదక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జె.సీతారామయ్య మాట్లాడుతూ సుమారు 60 సంవత్సరాలుగా విప్లవ ఉద్యమాలలో ఎన్నో కీలకమైన బాధ్యతలను ఆమె నిర్వహించారన్నారు. గోదావరిలో ప్రతిఘటన పోరాట ప్రాంతంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ఆమె జీవితాంతం ప్రజల పక్షాన ముఖ్యంగా దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని భారత దేశంలో మితవాద రివిజనిస్ట్ విధానాలతో ప్రజలను మోసం చేస్తూ పాలకవర్గ పార్టీలకు తోకలుగా మారిన రివిజనిష్ట పార్టీల బండారాన్ని బట్టబయలు చేశారని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దోపిడీకి పీడనకు వ్యతిరేకంగా వ్యవసాయక విప్లమే వారిదిగా నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని సాధించడమే లక్ష్యంగా భావించి ప్రతిఘటన పోరాటమే ప్రాథమిక రూపంగా సిద్ధాంతకరించిన పుల్లారెడ్డి అనుచరరాలిగా ఆమె పని చేశారని వివరించారు. ఆమె మరణం పీడిత ప్రజలకు తీరని లోటని రాధక్కకు సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ విప్లవ జవహర్లార్పిస్తున్నదని ఆమె కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నదని అక్క చూపిన ప్రతిఘటన పోరాట మార్గాన్ని అనుసరించాలని ప్రజలకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిలుపునిస్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక, యువజన సంఘాల నాయకులు ఐ ఎఫ్ టు యు జిల్లా కార్యదర్శి రాసుద్దీన్,పార్టీ పట్టణ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్,ప్రగశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బయ్య శారద,వివిధ నాయకులు రావూరి ఉమామహేశ్వరరావు, మహేందర్, చారి, సాయి, వరప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మిషన్ భగీరథ కార్మికుల గోడు పట్టదా..?

**మిషన్ భగీరథ కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు జిల్లేపల్లి బాబురావు**



మధిర, సూర్య మేజర్ న్యూస్:
మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్ లో వున్న జీతాలను వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు జిల్లేపల్లి బాబురావు అన్నారు. ఖమ్మంజిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ స్కీములలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుపూర్తి అయి నాలుగవ నెల నడుస్తున్న నేటికి జీతాలు చెల్లించకుండా యల్ అండ్ టి. కంపెనీయాజమాన్యం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్మికులమైన మాతో వెట్టి చాకిరి చేపించుకుం తుందన్నారు. ఎండాకాలంలో కూడా జీతాలు ఇవ్వకున్నాను అనేకరకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రతి గ్రామానికి మంచినీటి సరఫరా చేసి డిపార్ట్ మెంట్ వారికి మరియు ప్రభుత్వం కు మంచిపేరు తీసుకువచ్చినా కూడా కార్మికులను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిపార్ట్మెంటు అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ తో సంబంధం లేకుండా ఎల్ అండ్ టి కంపెనీ యాజమాన్యం ప్రతినెల జీతాలు చెల్లిస్తామని అగ్రిమెంట్ ఉన్నా అట్టి నిబంధనలను తుంగలోతొక్కి జీతాలు చెల్లించలేదని ఆరోపించారు. ప్రభుత్వం నుండి మూడు నెలల క్రితం గ్రాంట్ వచ్చినా కూడా మాకు నేటికి జీతాలు చెల్లించకుండా యల్ %డ% టి కంపెనీ యాజమాన్యం మమ్ములను అనేకరకాలుగా ఇబ్బందులకుగురి చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ది.12-06-2024 నుండి స్కూల్స్, కాలేజిలు ప్రారంభం అవుతున్నందున మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులమైన మా పిల్లలను చదివించుకోవాలి అంటే పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలు రాక అనేకరకాల ఇబ్బందులను ఎదుర్కొంటునామని మా సమస్యలను మిషన్ భగీరథఅధికారులు ప్రభుత అధికారులు మానవతా దృక్పదంతో ఆలోచించి మమ్ములను మా పిల్లలను ఆదుకోగలని కోరారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి ముగిసిన లాటరీ ఎంపిక ప్రక్రియ





**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి సంబందించి 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ లో 128 సీట్లకు , 5వ తరగతి రెసిడెన్షియల్ 131 సీట్లకి సంబందించి విద్యార్థుల ఎంపిక లాటరీ ప్రక్రియ స్థానిక డి పి ఆర్ సి మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ తెలిపారు. 1వ తరగతికి 309 దరఖాస్తులు, 5వ తరగతికి 397 దరఖాస్తులు రావడం జరిగిందని,జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షం లో పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుండి భూలక్ష్మి ,సోషల్ వెల్ఫేర్ గురుకులాల జిల్లా కన్వీనర్ శ్రీమతి జ్యోతి, కార్యాలయ పర్యవేక్షకులు హనుమంతరావు, సీనియర్ సహాయకులు ఆర్ వి ఆర్ ప్రసాద్, ఎం.డి.అస్లామ్ ఖాన్ జూనియర్ సహాయకులు శంకర్, ఫాతిమా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వంగవీడు - మోటమర్రి మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి 30 కోట్లు మంజూరు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మండలం పరిది లోని వంగవీడు క్రాస్ రోడ్ నుండి మోటమర్రి వరకు ఐదు కిలోమీటర్లు బీటీ రోడ్డు, నది పైన బ్రిడ్జి నిర్మాణం కొరకు 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయగా అట్టి పనుల శంకుస్థాపన కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాజీ ఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి నాగిరెడ్డి భూక్య రాంబాబు సిద్దిపోవు ప్రసాద్ సైదా ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుక్కా కృష్ణవేణిని పరామర్శించిన మంత్రి పొంగులేటి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస రెడ్డి పెనుబల్లి మండలంలో పర్యటించారు. వీఎం బంజర్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు భుక్యా క్రిష్ణవేణి కుమార్తె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంకాయలపాటి వెంకటేశ్వరరావు మనుమరాలు తేజశ్రీ ఇటీవల ఆకస్మాతుగా మృతి చెందడంతో మరణ వార్త తెలిసి మంత్రి పోగులేటి మంగళవారం వీఎం బంజర్ లో గ్రామంలోని క్రిష్ణవేణి నివాసంలో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి తహసిల్దార్ గంట ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, బొర్రా కోటేశ్వరావు, వీర బోయిన ప్రకాష్, బల్లి కాసులు, పిల్లి నవజీవన్, కర్రి సదా, అలుగోజు రామ నరసింహారావు, యడ్ల సుబ్బారావు, యలమంచి రమేష్, సీఐ వెంకటేష్, కె. ఎస్సై వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడకు "జోనబోయిన" ట్రస్ట్ చేయూత వీల్ చైర్ వితరణ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....జోన బోయిన ట్రస్ట్ ద్వారా సిపిఎం సిఐటియు హమాలి యూనియన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ దివ్యాంగునికి బహుకరించారు. పెనుబల్లి గ్రామంలో మామిడి తోటలో నివాసముంటున్న గోపి అనే యువకుడికి పోలియోతో గత 24 సంవత్సరాలుగా అంగవైకల్యంతో ఇబ్బంది పడుతూ ఉన్నాడు. గోపి పరిస్థితి చెల్లించిన సిపిఎం సిఐటియు హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులు జోనబోయిన ట్రస్ట్ వారితో సంప్రదించి వీల్ చైర్ను సుమారు 7000 రూపాయలు విలువచేసే వీల్ చైర్ ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ ఇలాంటి అంగవైకల్యంతో బాధపడుతున్నటువంటి వారిని ఆదుకోవడంలో జోనబోయిన ట్రస్ట్ వారు ముందుంటున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి వారిని ప్రభుత్వం కూడా ఆదుకొని అంగవైకల్యం ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కలకోట అప్పారావు హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిద్దె స్వామి, నాగయ్య, రాములు, మల్లెల వెంకటేశ్వరరావు, మోదుగుమ్మడి ప్రసాదు, సహచర హమాలి వర్కర్స్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



వైరా.సూర్యమేజర్ న్యూస్:ఖమ్మం జిల్లా వైరా లో నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వా దృష్టికి తీసుకువెళ్లి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కార్పొరేషన్ కోసం జిల్లా మంత్రులతో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతానని సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. నాయి బ్రాహ్మణులు కు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు ను వంద రోజులలో అమలు చేసి చూపించారని అన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**వైరా.సూర్యరూరల్ న్యూస్:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో వైరా బ్రాహ్మణ పల్లికి చెందిన గంట హరితకు నర్సింగ్ థర్డ్ ఇయర్ కాలేజీ ఫీజు కోసం పదిహేను వేల రూపాయలను లయన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ ఉంద్రు వరలక్ష్మి ఉంద్రు శ్యామ్ బాబు ఆర్థిక సాయం తో అందించారు. కార్యక్రమం లో రిజియన్ చైర్ మెన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడు తూ ఇప్పటివరకు అనేక మంది పేద విద్యార్థులకు కాలేజీ ఫీజుల నిమిత్త%శీ% ఆర్థిక సాయం అందించామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు కిషన్ రాయి మరికంటి గోపాల్ ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి ఆర్టీసీ సేవలు అభినందనీయం

**మజ్జిగ ముగింపు సభలో రూరల్ సీఐ వెంకటేష్**
**దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**
**ఆళ్ళకుంట ను సన్మానించిన సత్తుపల్లి డిపో మేనేజర్**



కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జూన్11): ప్రయాణికులకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని సత్తుపల్లి రూరల్ సీఐ వెంకటేష్ అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు వేసవిలో ప్రయాణికులకు 70 రోజులపాటు దాతల సహకారంతో అందించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రయాణికుల ఆరోగ్యమే ముఖ్యమని భావించి వేసవిలో 70 రోజులపాటు కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ, ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్ అందించడం చాలా గొప్ప విషయమని డిపో మేనేజర్ యు రాజలక్ష్మి సేవలు మరువలేనివి అని అన్నారు. ఏ కార్యక్రమాన్ని కల్లూరులో ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టిన దాతలు ముందుకు వచ్చి విజయవంతం చేయడం చాలా ఆనందకరంగా ఉందని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. దాతలు అందిస్తున్న సహకారం సత్తుపల్లి డిపో మరువలేనిది అని ఆమె పేర్కొన్నారు. మూడు నెలలపాటు కూలింగ్ మినరల్ వాటర్ అందించిన బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆళ్లకుంట నరసింహారావు ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావును లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. 70 రోజులు పాటు నిర్విరామంగా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన దాతల సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్లూరు బస్టాండులో ప్రతి వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచితంగా మజ్జిగ పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్న సత్తుపల్లి డిపో అధికారులను, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి. చంద్రావు, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు లు ఈ సందర్భంగా అభినందించారు. చివరి రోజు కల్లూరు గ్రామపంచాయతీ వారు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు, పంచాయతీ అధికారి, ఎల్ డి సి శామ్యూల్, నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, ధారారంగా, ఉస్మాన్,శ్రీనాధ్, రాము యాదవ్, రుక్మిణి, దామాల సురేష్, బైర్ల కాంతారావు, దార్ల నరసింహారావు, ఆర్ఎంపి వైద్యులు రాజు, కిషోర్, లైన్స్ క్లబ్ చలువాది. నగేష్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వైరా టౌన్ సూర్య న్యూస్ :-**
మండల పరిధిలోని పులిగుండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద మంగళవారం పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 23 వసంతాలు పూర్తవడంతో ఒక్కసారిగా కలుసుకున్న వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను,చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని ఎంతో సరదాగా గడిపారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో పులిగుట్ట దేవాలయ పరిసరాలన్ని సందడిగా మారాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చిన్నతనంలో విద్యనభ్యసించిన పాఠశాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారు.చిన్నతనంలో తమతో పాటు చదువుకుని ప్రస్తుతం ఈ లోకంలో లేనటువంటి విద్యార్థులకు నివాళులు అర్పించారు. అనంతరం ఒకరికొకరు గిఫ్ట్ ప్యాకెట్స్ అందించుకొని,విందులో పాల్గొన్నారు.గద్దల లక్షాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్,నాగేశ్వరరావు,పర్వీన్, శ్రీవాణి,కృష్ణవేణి,వెంకట్రావు, రవి,శైలజ,కుష్మావతీ,కవిత, తోట నరసింహారావు,తెనాలి నరసింహారావు,కిరణ్, నాగమణి,మజీద్,సురేష్, లక్ష్మి,కృష్ణయ్య,కృష్ణవేణి,అలీమ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన, ఉజ్వల భవిష్యత్తు



జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్









ఖమ్మం, (సూర్య బ్యూరో): ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక రమణ గుట్టలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, పిల్లలచే ర్యాలీగా, విద్య ప్రాముఖ్యత, ప్రతిఒక్కరు చదువుకోవాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఇంటింటికి తిరుగుతూ, ఇంట్లో చదువుకొనే పిల్లలు ఉన్నది, ఏ పాఠశాలలో చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టీపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత పెరిగిందని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ గా ప్రతి నెల పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని, విద్యార్థుల పురోగతే లక్ష్యంగా ఎప్పటి కప్పుడు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు విఫలమైన చంద్రయాన్ ప్రయోగాన్ని మన భారత శాస్త్రవేత్తలు విజయవంతం చేశారని, అటువంటి శాస్త్రవేత్తలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఐఐటి, నీట్ ఫలితాల్లో మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని, క్రీడా పోటీలలో సైతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికంగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకునే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

అంతకుముందు కలెక్టర్ స్థానిక ఎన్ఎస్సి కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు వచ్చినది అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, క్రొత్తగా ఎంతమంది నమోదు అయ్యింది అడిగి తెలుసుకున్నారు. బడి బాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి, తిరిగి చదువుకునేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పరుచూరి మురళి తల్లి మృతికి మంత్రి పొంగులేటి నివాళులు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :-** : సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరుచూరి మురళి తల్లి మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నగరంలోని బైపాస్ రోడ్డులో గల వారి నివాసంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర విద్యాసంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మిక్కిలినేని నరేంద్ర, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, బోడా శ్రావణ్, షేక్ ఇమామ్, ఉమ్మినేని కృష్ణ, కాంపాటి వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఏనోష్ ,చంద్ర 25 వ, వివాహ వార్షికోత్సవ వేడుకలు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 11 : పట్టణంలో టీ జీ యం వరి షిప్ సెంటర్ మెయిన్ రోడ్డు కల్లూరు లో మంగళవారం ఏ ఐ సీ సీ రాష్ట్ర అధ్యక్షులు ప్రభుని సేవలో అహర్నిశలు అను నిత్యము శ్రమిస్తూ, అనేక మందిని క్రీస్తు ప్రభు సన్మార్గంలో నడిపిస్తున్న దైవ సేవకులు, టీ జీ యం డైరెక్టర్ రేవ, పి ఏనోష్ కుమార్ - చంద్ర ల 25 వసంతాలు సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలను వారు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య చరవాణి ద్వారా వారి ఇరువురకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా ఖమ్మం సి ఐ హానూక్ దంపతులు వారి వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటుగా సత్తుపల్లి నియోజక వర్గం నుండి 5 మండలాల పాస్టర్స్ పాల్గొని మందిరంలో కేక్ కట్ చేశారు. జీవితంలో ఇటువంటి వివాహా వార్షికోత్సవ వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రూ28,30,000 కుచ్చు టోపీ..

**ఎర్రుపాలెం మండలం జమలాపురం యూనియన్ బ్యాంకు లో జరిగిన సంఘటన.**
**వెంకటాపురం వివో భర్త కన్నయ్య సిసి సంతకం పోజురీ చేసి మోసం చేసిన వైనం..**
**బ్యాంకు ఎదుట ఆందోళన చేసిన మహిళలు..**
**రెండు దఫాలుగా డబ్బులు చెల్లిస్తానని బ్యాంకు మేనేజర్ శ్రీనాథ్ సమక్షంలో ఒప్పుకున్న కన్నయ్య..**
**ఆందోళన విరమించుకున్న మహిళా సంఘాలు..**



ఖమ్మం, (సూర్య బ్యూరో): :మండలం పరిధిలోని జమలాపురం యూనియన్ బ్యాంక్ లో డ్వాక్రా మహిళలకు ఓ వ్యక్తి కుచ్చు టోపీ పెట్టాడు. రూ28,30, 000లక్షలు సిసి సంతకాన్ని ఫోర్జరీ చేసి వెంకటాపురం గ్రామంలో ఉన్న 30 గ్రూపులకు చెందిన 300 మంది సభ్యుల నగదును డ్రా చేసుకొని తన వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నాడు. విషయాన్ని లేటుగా తెలుసుకున్న డ్వాక్రా సభ్యులు కుంపటి కన్నయ్య ను అడగగా డబ్బులు సన్నిహితుల ఎకౌంటు కు ట్రాన్స్ఫర్ చేయించి డ్రా చేశానని తెలిపాడు. దీంతో ఆగ్రహించిన సభ్యులు బ్యాంకు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో కొంపటి కన్నయ్యను బ్యాంకు మేనేజర్ శిష్ట శ్రీనాథ్ అడగగా డబ్బులు వాడుకున్నానని తెలిపాడు దీంతో ప్రైవేట్ సెటిల్మెంట్ చేసి నగదును రికవరీ చేస్తానని కన్నయ్య తెలిపాడు కన్నయ్య.భార్య శిరీష వెంకటాపురం గ్రామంలో వివో గా పని చేస్తున్నట్లు సమాచారం. మేనేజర్ వివరణ కన్నయ్య అనే వ్యక్తి గతం నుంచి డ్వాక్రా సభ్యులకు సంబంధించిన లావాదేవీలను తానే కొనసాగిస్తారని అదే నమ్మకంతో డ్వాక్రా గ్రూపులకు తీర్మానం ద్వారానే లోన్ అందించినట్లు, నిందితులు తన స్వప్రయోజనానికి ఆ నగదును వాడుకున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలి

**– జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో): ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బడి బాట, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తిపై విద్యాశాఖ, ఇంజనీరింగ్, మండల సమాఖ్యలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి, బడీడు పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని అన్నారు. గుర్తించిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పన, ఇంగ్లీష్ మీడియం బోధనపై అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొని అప్ గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాల వయసున్న చిన్నారు లందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ, విద్యా బోధన, పై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ మిగిలిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వారంలోగా పనులన్నీ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంఘాలే పనులు చేపట్టాలని, నిధుల మంజూరు విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు యూనిఫామ్స్ విద్యాశాఖ అధికారులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్ సంబంధించిన పనులు చేపట్టాలని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నచోట పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సైతం మరింత బలోపేతం చేయాలని సూచించారు. పాఠశాలల పునఃప్రారంభం రోజున పాఠశాలలను అరటి, మామిడి ఆకులతో అలంకరణ చేయాలని, పండుగ వాతావరణం స్ఫూరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రవేశం, ఆవరణలో వీధిదీపాల ఏర్పాటుచేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ , జడ్పి సీఈఓ ఎస్. వినోద్, డీఆర్డీఓ ఆర్. సన్యాసయ్య, డిఐఇఓ రవిబాబు, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, బి.సి. వెల్ఫేర్ అధికారి జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. విజయలక్ష్మి, పంచాయతీరాజ్, మునిసిపల్, ఆర్ అండ్ బి ఇఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కను హత మార్చిన సోదరుడు

**కూల్ డ్రింక్ లో విషం కలిపి హత్య**
**అక్క ఆస్తిని కాజేయాలని పన్నాగం**
**విలేకరుల సమావేశంలో సీఐ వెంకటేష్**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....ఆస్తి తగాదా విషయంలో అనారోగ్యంతో ఉన్న తోడబుట్టిన అక్కను హత్య చేసిన తమ్ముడిని వియ్యం బంజర పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సీఐ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో సిఐ వెంకటేష్ మాట్లాడుతూ పెనుబల్లి మండలం వి రామచంద్రరావు బంజర్ గ్రామంలో 2021 సంవత్సరంలో దూదిపాళ్ల కనకమ్మ (70) అనారోగ్యంగా ఉండడంతో ఆమె 6 ఎకరాల ఆస్తిని చేజిక్కించుకునేందుకు ఆమె సోదరుడు కోమటి వెంకటేశ్వరరావు శీతల పానీయంలో విషం కలిపి తన అక్కకు తాగించి హత్యకు పాల్పడ్డాడు. అనారోగ్యంతో తన అక్క మృతి చెందినట్లుగా బంధువులను, గ్రామస్తులను నమ్మబలికాడు. మరో సోదరుడు కోమటి నాగేశ్వరరావు తన అక్క మృతికి అనుమానాలు ఉన్నాయని వివిఎం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద కేసుగా నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ కి పంపారు. ఇటీవల సమయంలో విషం కారణంగానే దూదిపాళ్ల కనకమ్మ మృతి చెందినట్లు నివేదిక అందడంతో అనుమానాస్పద కేసుని హత్య కేసుగా నమోదు చేసి కోమటి వెంకటేశ్వరరావుని రామచంద్ర రావు బంజర్ లో కస్టడీలోకి తీసుకొని సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచారని ముద్దాయి 15 రోజులు జుడిషియల్ రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పించిందని సీఐ ఎన్. వెంకటేష్ తెలిపారు.

## మనస్తాపంతో యువతి మృతి..



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:– మండల పరిధిలోని ములుగుమాడు గ్రామానికి చెందిన షేక్ రెహనా బేగం (23) మనస్థాపనతో మంగళవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది దీనికి సంబంధించి ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వీరులపాడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఇస్లావత్ క్రాంతి కుమార్ ను ప్రేమించింది. క్రాంతి కుమార్ మృతురాలు కాకుండా వేరొక అమ్మాయిని వివాహం చేసుకున్నందున మృతురాలు రెహనా బేగం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు పెట్టారు. విచారణ చేసిన మధిర టౌన్ పోలీసులు క్రాంతి కుమార్ ను అరెస్టు చేసి జైలుకు పంపారు. క్రాంతి కుమార్ ఈనెల 10వ తేదీన బెయిల్ పై విడుదల అయ్యారు. విషయం తెలిసిన రెహనా బేగం మనస్థాపం చెంది మంగళవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో తన ఇంటిలో ఎవరు లేని సమయంలో చున్నీతో రేకుల పైపుకి ఉరి వేసుకొని మృతి చెందారు. మృతురాలు తండ్రి మాబు సాహెబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## రామోజీ రావు కు నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, సూర్య ప్రతినిధి.**మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రామోజీ ఫిల్మ్ సిటీ లో దివంగత ఈనాడు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు గారికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిచారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, స్థానిక రమణగుట్ట రజక వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించారు. అద్దె ఇంట్లో వసతుల లేమితో నిర్వహిస్తున్న పాఠశాలకు వెంటనే స్థల గుర్తింపు చేసి, భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెవిన్యూ అధికారులతో సర్వే చేపట్టి తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఖమ్మంలో రెండు రోజులు డిప్యూటి సీఎం భట్టి పర్యటన

**-తుమ్మల, పొంగులేటితో కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**
**నేడుపాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ**
**-మధిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**13న సీతరామ ప్రాజెక్టు పనుల పరిశీలన**



ఖమ్మం, (సూర్య బ్యూరో):డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఖమ్మంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. నేడు రేపు మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సాగునీటి ప్రాజెక్టుల పనుల పరిశీలన, అధికారులతో సమీక్షతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాలనపై ప్రత్యేక దృష్టి సారించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన సీతరామ ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సంకల్పంతో ఇప్పటికే సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డితో కలిసి పలు మార్లు రాష్ట్ర సచివాలయంలో సమీక్షలు నిర్వహించారు. కాగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాజెక్టును ఈ నెల 13న మంత్రులతో కలిసి సందర్శిస్తారు. అధికారులు కాగితాల్లో చూపించిన పురోగతి, వాస్తవ స్థితిని పరిశీలించిన ఆనంతరం అక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి దశ దిశ నిర్దేశం చేయనున్నారు. పట్టువదలని విక్రమార్కుడిగా ఇందిరా, రాజీవ్ సాగర్ (సీతరామ) ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భట్టి చాల పట్టుదలతో ముందుకు సాగుతున్న నేపత్యంలో అధికారులు సైతం ఇందుకు తగ్గట్టుగా మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశారు.పర్యటన సాగుతుందీలా రెండు రోజుల పాటు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఇలా పర్యటిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఆతరువాత ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో శాఖల వారీగా సమీక్ష చేస్తారు. మధ్యాహ్నం 3 30 గంటలకు మధిర నియోజకవర్గం చింతకాని మండలం వందనం-పుట్టకోట, పాతర్లపాడు- గోవిందపురం గ్రామాల మధ్యన పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ నెల 13న ఖమ్మం నుంచి ఉదయం 8.30 గంటలకు సీతరామ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరుతారు. ఉదయం 10గంటలకు దుమ్ముగూడెంకు చేరుకొని సీతరామ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. సీతరామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ రెగ్యూలేటర్, ఆశ్వారావుపేట మండలం బిజి కొత్తూర్లోని పంప్ హౌజ్, కెనాల్, ముల్కలపల్లి మండలం పంప్ హౌజ్-2, కమలపురం మండలం పూసుగూడెం లోని పంప్ హౌజ్-3, కెనాల్స్ పనులను పరిశీలిస్తారు. అలాగే కమలపురం వయా పాల్వంచ, కొత్తగూడెం, జూలూరుపాడు మీదుగా ఎన్కూర్ లింక్ కెనాల్ పనులను తనిఖీ చేయనున్నారు.

## గాడిదల వాగు అక్రమణలు తొలగించండి

**- సాగునీరు సక్రమంగా ప్రవహించేలా కాలువలు,చెరువులకు మరమ్మత్తులు నిర్వహించండి**
**- నీటి పారుదల శాఖాధికారులను ఆదేశించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి**





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ పట్టణంలోని వైశ్యకాంతల , తామర చెరువు , గాడిదల వాగులను అధికారులతో కలిసి సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా రైతులు ఎం.ఎల్.ఏ దృష్టికి వేశ్యకాంతల చెరువు మెరక తూమును రిపేరు చేయవలసిందిగా కోరారు.స్పందించిన ఎం.ఎల్.ఏ వెంటనే ఇరిగేషన్ అధికారులను ఆదేశించి రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా తూము వద్ద పనులు చేయాలన్నారు. చెరువుల్లో మిగిలిన పూడికను తీసి నీటి నిల్వలు పెరిగే అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.వేశ్యకాంతల చెరువు కట్ట, ఎన్టీఆర్ కెనాల్ కట్టమీద వర్షాకాలం ప్రారంభం కాగానే మొక్కలు నాటి సింగరేణి వారిచే సంరక్షణ బాధ్యత తీసుకునే ఆదేశాలు చేశామని రైతులకు వివరించారు.అనంతరం ఎన్టీఆర్ కెనాల్ మీదుగా బేతుపల్లి చెరువు వరకు వెళ్ళి కాలువను పరిశీలించారు.కాలువలో ఉన్న ముళ్ళకంపలను శుభ్రం చేయవలసిందిగా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అనంతరం గాడిదల వాగును పరిశీలించి వాగు ఆక్రమణ లో ఉండటం వలన వరదలు వచ్చినప్పుడు ఇబ్బంది అవుతుందని ప్రజలు తెలియజేయగా ఆక్రమణలో ఉన్న వారిని తొలగించి వేశ్యకాంతల చెరువు వరకు గాడుదుల వాగు నుండి ఇబ్బంది లేకుండా నీరు వెళ్లే ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులు ఆదేశించారు.అనంతరం తామరచెరువు,పక్కన్న గల

పోడు భూములను పరిశీలించారు.తామర చెరువు ఆయకట్టు రైతులు చెరువు తూములు పాడవడం వల్ల రైతులకు ఇబ్బంది కలుగుతుందని చెరువు కాంట్రాక్టర్ నాసిరకమైన పనులు చేయడం వలన ఇబ్బంది వస్తుందని తెలపగా ,చెరువు భూములు ను సర్వే చేపించి భూ ఆక్రమణ జరగకుండా సర్వే రాళ్లు వేయాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులు ను ఆదేశించారు. ఏ పార్టీ వారైనా, ఎంతటి వారైనా సరే ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఉంటే వారిని ఉపేక్షించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నర్సింహారావు,గాదే చెన్నారావు,కమల్ పాషా,నీటిపారుదల శాఖాదికారులు,మిన్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.





# ఫ్రీడమ్ పార్క్ లో అభివృద్ధి ఎక్కడా ?

**- అధికారులు అండగా ఉన్నారా**
**- పనులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఎలా**
**- విచారణ జరిపి,అవినీతి చేసిన వారిపై కేసులు నమోదు చేయండి**
**అధికారులను ఆదేశించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి,రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్**







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఫ్రీడం పార్కులో అభివృద్ధి ఎక్కడ జరిగిందో అధికారులు తెలపాలని, ఫ్రీడమ్ పార్క్ అభివృద్ధి పేరిట పనులు జరుగుతుంటే పర్యవేక్షణ లేకుండా అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. పట్టణంలోని తామర చెరువును ఎం.ఎల్. ఏ డా.మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయకుమార్ లు మంగళవారం పరిశీలించారు. అనంతరం తామర చెరువు కట్ట మీద నిర్మించిన ఫ్రీడమ్ పార్క్ ను సంబంధిత అధికారులు తో కలిసి పరిశీలించి పార్క్ నిర్మాణం లో జరిగిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు పార్కులో జరిగిన నాణ్యత లోపాలను వారి దృష్టికి తీసుకురావడంతో. పార్కులో కలియతిరిగి అభివృద్ధిలో జరిగిన పనులను తనిఖీ చేశారు. ఫ్రీడమ్ పార్క్ పూర్తి చెయ్యకుండా, టైల్స్ వేసినప్పుడు సిమెంట్ కూడా వాడకుండా కేవలం మట్టి మీద టైల్స్ వేసినా పర్యవేక్షించని అధికారులను పిలిచి వారి ముందే పనుల్లో డొల్లతనాన్ని భయటపెట్టారు. కేవలం డబ్బులు కోసం కాంట్రాక్టర్ నాసిరకం నిర్మాణం చేపట్టి ప్రభుత్వానికి పంగనామాలు పెట్టి దోచుకున్నాడని ఆరోపించారు. ఫ్రీడమ్ పార్క్ లో భారీ అవినీతి జరిగిందని విచారించి అవినీతి ని బయటకు తీసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ అధికారులు తో దర్యాప్తు చేపించి బాద్యులు పై చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.రాష్ట్ర నాయకుడు దయానంద్ మాట్లాడుతూ కేవలం ఒక్క తామర చెరువు కట్ట మీద జరిగిన అభివృద్ధి పనుల్లోనే సుమారు రూ.3 కోట్ల అవినీతి జరిగిందని, కనీస నిబంధనలు పాటించకుండా కేవలం డబ్బులు కోసం పార్క్ నిర్మించినట్లుగా పనులు చేసి బిల్లులు తీసుకున్నారని తెలిపారు. పార్క్ లో ఆహ్లాద వాతావరణం కోసం మంచి మొక్కలు కూడా వెయ్యకపోవటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్క్ నిర్మాణం లో అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్,అధికారులను ఉపేక్షించమని హెచ్చరించారు.పనులు జరుగుతున్నప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయకుండా ఎలా బిల్లులు పాస్ చేశారని ప్రశ్నించారు.త్వరలో పూర్తి విచారణ జరిపి నివేధిక అందించాలని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు,గాదే చెన్నారావు,కమల్ పాషా,మానుకోట ప్రసాద్ పింగళి సామ్యుల్, కొల్లి నర్సింహరావు,గఫార్,నాగళ్ళ ప్రసాద్,నాగళ్ళ రామారావు,మున్సిపల్ కమీషనర్ రవి,ఈ.ఓ సురేష్, నీటిపారుధల శాఖ ఈ.ఈ శ్రీనివాస రెడ్డి,డి.ఈ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



# నేడు పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం సూర్య బ్యూరో:**



తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 06.30గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో మున్నేరు ప్రొటెక్షన్ వాల్స్ పనులను సందర్శిస్తారని తెలిపారు. 10గంటలకు 60వ డివిజన్ రామన్నపేటలోని జెడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో అభివృద్ధి పథకాలపై మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సమీక్షిస్తారని తెలిపారు.

అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని దానవాయిగూడెం, రామన్నపేట, కామంచికల్, పాటివారిగూడెం, జాన్ బాద్ తండా , పడమటి తండా, దారేడు తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం 25 ఏళ్ల ప్రజాప్రస్థానం

## – హైదరాబాదులో ఆగస్టు 25న జాతీయ మహాసభ

## – మొదటి ఆహ్వాన పత్రికను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు అందజేసిన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్





**సూర్య (మేజర్ న్యూస్)**

జూన్ 11 ఖమ్మం నగరం బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులో నిర్వహించనున్న బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ మహాసభ తొలి ఆహ్వాన పత్రికను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ హైదరాబాదులోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో కలసి అందజేశారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర పేద వర్గాల చైతన్యం అభివృద్ధి విద్యార్థి యువజన మహిళ కార్మిక రైతు ప్రజా సమస్యల పరిష్కారానికి గత 25 ఏళ్లుగా బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అంబేద్కర్ చైతన్య యాత్ర అంబేద్కర్ అంబేద్కర్ చైతన్య బాట దళిత గిరిజన చైతన్య సదస్సులు జన దీక్షలు జనభేరి యువభేరి సదస్సులు ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణకై పలు ఉద్యమాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సెమినార్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి వర్ధంతి సభలు విగ్రహావిష్కరణలు తెలంగాణ రాష్ట్ర సాధనకై తెలంగాణ బహుజన సభలు ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు చలివేంద్రాలు అన్నదానం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ పేదలకు వస్త్రాలు పంపిణీ లాక్ డౌన్ సమయంలో పేదలకు నిత్యవసర వస్తువులు మాస్కులు శానిటైజర్లు పంపిణీ చేసి అన్ని వర్గాల ప్రజల ప్రముఖుల మన్నలను పొందడం జరిగిందని లింగాల రవికుమార్ తెలిపారు ఆగస్టు 25న హైదరాబాదులో నిర్వహించనున్న జాతీయ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేసి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం 25 ఏళ్ల సామాజిక ప్రజాప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల్లో ప్రముఖుల్ని ఆహ్వానించి భవిష్యత్తు కార్యాచరణతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమస్ఫూర్తితో మరింత ముందుకు సాగుతామని లింగాల రవికుమార్ తెలియజేశారు.

# నేడే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనసభను జయప్రదం చేయండి

## –కంకణాలఅర్జునరావు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ఉ**

జూన్ 12న సాయంత్రం ఐదు గంటలకు రింగ్ రోడ్డు సెంటర్లో వైరా పట్నంలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను నిర్వహిస్తున్నామని, దీనిలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఉద్యమకారుల నాయకుడు కే అర్జున్ రావు కోరారు. మంగళ వారం వైరా రిజర్వాయర్ స్విమర్స్ వద్ద కరపత్రాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కె అర్జున్ రావు మాట్లాడుతూ, 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి 369 మంది ఉద్యమకారులు ప్రాణాలు త్యాగం చేశారని మలిదశ ఉద్యమంలో 1200 మంది అమరులైనారని, పోరాడి సాధించుకున్న తెలంగాణను దోపిడీదారుల పరం చేశారని ఆయన విమర్శించారు. ఉద్యమకారులు అనేక కేసులలో ఇరికించబడే జైలు పాలైనారని, నిత్యం శ్రమిస్తూ రోడ్లమీదనే ఉన్నారని, చైనా లాంగ్ మార్చిన తలపించే విధంగా మిగిలిన మార్చిన నిర్వహించారని, సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ద్రోహులే కైవసం చేసుకుని లబ్ధి పొందినారని, నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు 250 గజాలు ఇవ్వాలని, అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఉచిత బస్సు పాసులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ సాధన జరిగే 10 సంవత్సరాల కాలమైందనీ, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైరాలో సమ్మేళన సభను నిర్వహిస్తున్నామని ఉద్యమకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్దప్రోలు లక్ష్మయ్య మీరా, స్మైలీ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసి అభినందనలు తెలియజేసిన తాండ్ర వినోద్ రావు









**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఢిల్లీ లో నూతనంగా కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, జ్యోతిరాదిత్య సిందియా, గజేంద్ర సింగ్ షేకావత్, లను మర్యాద పూర్వకంగా కలిసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కరించాలి..భూక్య

## –ఈనెల 25, 26న జరుగు రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..తాళ్ళపల్లి

**కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్).**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొన్నటున్న ముఖ్యమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం,తాళ్లపల్లి.కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.ఆపార్టీ మండల కమిటీ సమావేశాన్ని మండలకేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో వద్ద దారాగాని రాములు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ప్రకటించిన అనేక హామీలు,సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డుతో ముడిపడి ఉన్నదని ప్రభుత్వం వెంటనే అర్హులైన వాళ్ళందరికీ రేషన్ కార్డులు అందించి ఆదుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి పరచాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం అమలుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఒకో రైతుకు 2లక్షల ఋణమాపు ప్రకటించిన వాటిని మాపిచేసి కొత్త రుణాలు బ్యాంకర్లు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ గ్రామపంచాయతీ కార్మికులు తదితర కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. పార్టీ సభ్యులందరికీ రాజకీయ విద్య కల్పించడానికి ఈనెల 25 ,26న తేదీలలో చిన్నగోపతి గ్రామంలలో జరుగుమండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సభ్యులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల నాయకులు మోత్కూరి వెంకటేశ్వరరావు,డా. బోయినపల్లి శ్రీనివాసరావు, చింతపల్లి ప్రసాద్, రోషన్ బేగ్, లింగాల చిన్న దానయ్య, జొన్న బోయిన అంజయ్య, తాళ్లపల్లి విజయ, యర్రమళ్ళ మాధవరెడ్డి ,తాత వెంకయ్య,లి బొమ్మగాని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీ ఆగస్త్య పీఠం పీఠాధిపతులు స్వామి సుగుణానంద గాయత్రి





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గ పరిదిలోని కల్లూరు పెద్ద చెరువు కట్ట మీద గల మహిమాన్వితమైన శ్రీ శివాంజనేయ స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ,ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం ,నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన శ్రీ ఆగస్త్య పీఠం పీఠాధిపతులు స్వామి సుగుణానంద గాయత్రి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా,ఆలయంలో స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతంలో నిర్మించిన 49 అడుగుల అభయాంజనేయ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి, దేవత మూర్తులను దర్శించుకున్నారు. ఆలయ సమీపంలో నిర్మిస్తున్న కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పలు వాస్తు మార్పులు, చేర్పులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు ముఖంగా ఆలయం నిర్మాణం ఉండటం, గంగమ్మ తల్లి ఆశీర్వదిస్తున్నట్టుగా ఆలయానికి తూర్పుముఖంగా విశాలమైన పెద్ద నీటి వనరు కలిగిన చెరువు ఉండటం విశేషమన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా విరాజుల్లుతుందని, మహిమాన్వితమైనటువంటి శివాంజనేయ స్వామి ఆలయం అశేష భక్తజనుల నీరాజనాలు అందుకుంటూ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. హిమాలయాలలో ఉన్న యోగులు శ్రీ వీరేంద్ర బాబా మరో ఇద్దరు మౌన స్వాముల అభీష్టం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా నరసింహారావు పాలెం గ్రామ సమీపంలోని విశాలమైన ఆహ్లాదకరమైనటువంటి అటవీ ప్రాంతంలో గుట్టల నడుమ 2018 వ సంవత్సరం జనవరి 22వ తేదీన వసంత పంచమి శుభ సమయంలో శ్రీ ఆగస్త్య పీఠం ఆశ్రమం నెలకొల్పి గాయత్రీ మాత అమ్మవారిని ప్రతిష్టించినట్లు తెలిపారు

.కఠినమైనటువంటి నియమ నిష్ఠలతోనిత్యం వేద మాత గాయత్రి మాత మంత్ర జపం చేస్తూ వివిధ ప్రాంతాల నుంచి తన వద్దకు తరలివచ్చే భక్తులకు ఉపదేశాలు చేస్తూ, హెూమాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, భక్తుల సమస్యల పరిష్కారం కోసం మార్గాన్ని చూపిస్తూ ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందిస్తున్నట్టి పేర్కొన్నారు. అనంతరం పెద్ద చెరువు కట్ట శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆగస్త్య పీఠం పీఠాధిపతులు "శ్రీ సుగుణానంద గాయత్రి"వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి శివాంజనేయ స్వామి వారి మెమొంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహ కమిటీ సభ్యులు లక్కినేని నరసింహారావు ,వలసల సూర్యనారాయణ మంద పాటి మాధవరెడ్డి పుచ్చకాయల సత్తిరెడ్డి, బొల్లం రామారావు, మేకల కృష్ణ, పోట్రు కృష్ణయ్య, ఐలూరి రామిరెడ్డి, మేకల అప్పారావు, పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

### -కౌలు రైతులకు రైతు బరోసా ఇవ్వాలి
### -సిపిఎం వైరా పట్టణ సభ్యుల రాజకీయ క్లాసులు ప్రారంభం
### -సిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు




**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః-**

సిపిఐ(ఎం) వైరా పట్టణ పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మదు విద్యాలయంలో జరుగుతున్నవి. మంగళవారం జరిగిన రాజకీయ క్లాసులకు పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఉదయం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు వర్తమాన రాజకీయాలు బోధించారు. నేడు అధికారం దక్కించుకొనే విధంగా దేశ రాజకీయాలు ఉన్నాయని, అధికారం కోసం ప్రజాసమస్యలు గాలికి వదిలేశారని, ఎన్నికలో గెలుపు కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. భారత వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయ బడుతుందని, వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పెరుగుతున్న వేడి వలన వ్యవసాయ పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వేంటనే ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మధ్యాహ్నం మతం-మతోన్మాదం క్లాసు వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్ బోధించారు. బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతుందని, లౌకిక రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ క్లాసుల్లో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వేంకటయ్య, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు

### -ఘన సత్కారం అభినందనలు, -పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్









**జూన్ 11 ఖమ్మం:**

ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం శారీరక మానసిక మనోధైర్యం కోసం కరాటే ప్రాక్టీస్ ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వం ఈవిధంగా ఆడపిల్లలకు నిరంతరం ఉచిత కరాటే శిక్షణ ఇవ్వాలని ఆడవారిపై జరుగుతున్న దాడులు, హింసలు, అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు గత 40 రోజుల నుండి నిర్వహించబడుతున్న కరాటే శిక్షణ నిర్వాహకులను శిక్షణ పొందుతున్న చిన్నారులను సీనియర్ నడక సాదకులు డాక్టర్ సీతయ్య, వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు లు అభినందించారు. ఈ సందర్భంగా ఈరోజు మంగళవారం పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులను పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో చిన్నారులను ట్రైనింగ్ ఇచ్చిన వారికి ప్రోత్సాహకరంగా పండ్లు, గుడ్లు, బిస్కెట్స్, చాకోలెట్స్ ఇచ్చి వారిపై పూలు జల్లి కురిపించి శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు.. అనంతరం కరాటే మాస్టర్స్ యం.సాయిరేఖ, పాషా, షకీరాలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ సీతయ్య, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ. నేటి పిల్లలు కరాటే విద్యను అభ్యశించడం వలన చక్కని క్రమశిక్షణ కలిగి ఉత్తమ పౌరులు కాగలు గుతారని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు పౌర సమాజం అన్ని విధాలా సహాయసహ కారాలు అందించి ప్రత్సహించాలని అప్పుడే ఆడపిల్లలకు రక్షణ ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారినుంచి రక్షణ కలుగుతుందని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాతలు శ్రీ శ్రీనివాస రెడ్డి, షఫీ లను అభినందించిన వారిలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, వెంకట్, సుదర్శన్, మూర్తి, నిరంజన్, శ్రీనివాస్,లింగయ్య, వీరయ్య, కృష్ణారెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రసాద్, దామోదర్ రెడ్డి ,తార, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## ప్రారంభం రోజే యూనిఫామ్, పుస్తకాలు అందించాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఘనంగా ప్రారంభించాలని నేల కొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.రాములు సూచించారు.మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మండలం లోని ప్రభుత్వ పాఠశాలల పున ప్రారంభం ను అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ప్రారంభించాలని సూచించారు .గ్రామంలోని ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభం చేపట్టాలని అన్నారు. విద్యార్థుల కు ప్రారంభం రోజునే ఏకరూప దుస్తులు పుస్తకాలను అందించాలని సూచించారు.పాఠశాలల ను అందంగా అలంకరించాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తి చేయాలని -ఆదేశించినట్లు పేర్కొన్నారు.బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బడిబాట కార్యక్రమం కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ప్రసాదు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయండి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు గట్టిగుండ్ల విజయ్ కోరారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... మండలం లోని నాచేపల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలలో యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి ని వెలికితీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13 న నాచేపల్లి లో క్రికెట్ పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.22,222, (ముత్తినేని వీరయ్య), రెండవ బహుమతి రూ.15,555 (ముండ్రా నాగప్రసాద్),మూడో బహుమతి రూ.11,111 (అమ్మ చారిటబుల్ ట్రస్టు ) నాల్గోవ బహుమతి రూ.5,555,(కాలపంగు బాబురావు),బెస్ట్ బ్యాట్స్ మన్ రూ.1000, (జీ.విజయ్),బెస్ట్ బౌలర్ రూ.1000( బండి రామారావు) లు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9505133745, 9347605971 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ప్రేరణ కాంపిటేషన్ రాష్ట్ర స్థాయికి గురుకుల విద్యార్థిని ఎంపిక

### -24 మందికి విజ్ఞాన జ్యోతి స్కార్ షిప్‌కు ఎంపిక

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకు బాలిక పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు.9 వ తరగతి చదువుతున్న కె.గ్రేషిత అనే విద్యార్థిని ప్రేరణ కాంపిటేషన్ లో ఖమ్మం జిల్లా స్థాయి లో ప్రతిభ కనపరిచారు.దీంతో రాష్ట్ర స్థాయి కి ఎంపికైయ్యారు. గుజరాత్ రాష్ట్రంలో జరిగే దేశ స్థాయిలో జరిగే కాంపిటేషన్ కు ఎంపికైనట్లు నే కొండపల్లి గురుకు పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.ప్రమీలా తెలిపారు.అదే విధంగా గురుకు పాఠశాలలో చదివే 24 మంది విద్యార్థినులు విజ్ఞాన జ్యోతి స్కాలర్ షిప్ కు పథకం కు ఎంపికయ్యారు. గురుకులంలో ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేసిన యంపీపీ విద్యార్థు-1-16 మంది, బైపీసీ కి చెందిన 8 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు.వీరికి ఒక్కొక్కరికి రూ.12 వే చొప్పున వారి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎంపీపీ మొదటి సంవత్సరం లో రూపశ్రీ 470 మార్కులకు గాను, 166 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆధ్యాపకు11, ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగటం వలన సాధ్యమవుతుందని ఆమె తెలిపారు.



## ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అత్త తులశమ్మ మృతి

### - నివాళులర్పించిన మండల నాయకులు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 11)మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్తగారైన వడ్డే తులశమ్మ (92) మంగళవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె పరిస్థితి విషమించి ఇంటి వద్దనే మృతిచెందారు. తులశమ్మకు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తాత మధు, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్, మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ బాధిత కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించారు. తులశమ్మ కు నివాళులర్పించిన వారిలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు మాజీ జడ్పిటిసి వున్నం వీరేందర్, కారేపల్లి సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, నాయకులు అజ్మీర వీరన్న, సీపీఐ జిల్లా నాయకులు తాతా వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు వల్లభినేని మురళి, వల్లభి నేని ప్రభాకర్, పాటి రంగయ్య, ఆర్టీఏ కమిటీ మాజీ సభ్యులు వల్లభనేని రామారావు, టిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ముత్యాల వెంకటప్పారావు, తాతా వెంకటేశ్వర్లు, అడపా పుల్లారావు కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్, వడ్డే అనంతరామయ్య, దమ్మాలపాటి రాంబాబు, తెలుగు రైతు జిల్లా నాయకులు దూదిపాళ్ల భాస్కరరావు, ఐటీ క్యారీడర్ హాస్టల్ అసోసియేషన్ కార్యదర్శి తాతా కరుణాకర్, ఖమ్మం హాస్టల్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లమోతు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు దమ్మాలపాటి ప్రభాకర్, పాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యుడి నెత్తిపై మరో పిడుగు.. మళ్లీ ఘాటెక్కిన ఉల్లి! కూరగాయలదీ అదే దారి..

సూర్య మేజర్ న్యూస్

కూరగాయలు కొనాలంటేనే సామాన్యుడు హడలెత్తిపోతున్నాడు. నిన్నమొన్నటి వరకు కాస్త పరవాలేదు అనుకున్న ఉల్లి ధర కూడా తాజాగా ఘాటెక్కింది. చూస్తుండగానే ధరలు పైపైకి చేరుతున్నాయి. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రూ.40 నుంచి రూ.45 వరకు పలుకుతోంది. మహారాష్ట్ర మార్కెట్ నుంచి దిగుమతులు తగ్గడమే ధర పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్ దేశ వ్యాప్తంగా ఫేమస్. ఈ మార్కెట్కు షోలాపూర్, నాసిక్, పూణే, అహ్మద్‌నగర్ ప్రాంతాల నుంచి నిత్యం కనీసం 450 టన్నుల వరకు ఉల్లి దిగుమతులు అవుతుంటాయి.ఇక ఇక్కడి నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లోని పలు మార్కెట్లకు సైతం ఉల్లి ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే ఈ మార్కెట్‌కు ప్రస్తుతం రోజుకు 240 టన్నుల ఉల్లి మాత్రమే వస్తోంది. ఫలితంగా గత వారం రోజులుగా ఉల్లి ధరల్లో మార్పులు వచ్చాయి. వారం క్రితం రిటైల్ మార్కెట్‌లో కేజీ రూ.20 నుంచి రూ.30 వరకు పలికిన కేజీ ఉల్లి.. ఇప్పుడు రూ.50 నుంచి రూ.60కి చేరాయి. వారం క్రితం నాసి రకం ఉల్లి రూ.100కు మూడు కిలోలు విక్రయిస్తుండగా.. ప్రస్తుతం దుకాణాల వద్ద నాణ్యతను కిలో రూ.40 నుంచి రూ.45 వరకు అమ్ముతున్నారు. పైగా త్వరలో బక్రీద్ పండగ ఉండటంతో డిమాండ్ అంతకంత పెరుగుతుంది. దీంతో ఉల్లి ధరలు కూడా పైపైకి చేరుతున్నాయి. డిమాండ్, సరఫరా మధ్య అంతరం ఏర్పడటం వల్ల ధరలు పెరిగాయని మార్కెట్ ట్రేడర్లు అంటున్నారు.మరోవైపు కూరగాయల ధరలు సైతం రెట్టింపయ్యాయి. వేసవి ఎండల తీవ్రత కూరగాయల సాగుకు తీవ్ర నష్టం కలగజేశాయి. అధిక ఉష్ణోగ్రతలకు పూత మాడిపోయి దిగుబడులు పడిపోవడంతో, ధరలకు రెక్కలొచ్చాయి. రూ.20 ఉండే కిలో వంకాయలు రూ.40కి చేరగా, బెండకాయలు రూ.24 నుంచి రూ.40కి చేరాయి. బీరకాయలు రూ.30 నుంచి రూ.50కి పెరిగాయి. ఇక టమాటా కూడా కిలో ధర రూ.20 నుంచి రూ.50కి పెరిగింది. మరోవైపు పప్పు, ఉప్పు వంటి నిత్యవసర వస్తువుల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకాయి. పెరిగిన ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు.



# చేతన ఫౌండేషన్ ఆట అవార్డు అందుకోవటం ఉమ్మడి జిల్లాకే గర్వకారణం



**– చేతన ఫౌండేషన్ సేవకుడు సతీష్ గుండపునేని**

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– భారత్, అమెరికా సహా ఏడు దేశాల్లో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న గ్లోబల్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మక అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) అవార్డును ఫౌండేషన్ వ్యవస్థాపకులు బయ్యారం మండల వాస్తవ్యులు వెనిగల రవి అందుకోవటం ఉమ్మడి ఖమ్మం జిల్లాకే గర్వకారణమని చేతన ఫౌండేషన్ సేవకుడు టివిపి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపనేని మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుండపనేని మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన, పుట్టిన భూమికి, సొంత ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలని తపనతో 2016లో వెనిగల రవి, వారి సతీమణి భార్య రేణుకతో పాటు పలు ఎన్నారైల సహకారంతో చేతన గ్లోబల్ ఫౌండేషన్ స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. భారత్, అమెరికాతో సహా ఏడు దేశాలలో తమ సేవలను విస్తరించి పేదలను అనేక విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో కరోనా సమయం లో వారి సేవలు చాలా విలువైనవి అంతేకాక వికలాంగులకు, వృద్ధులకు, పేద విద్యార్థులకు, వారు చేస్తున్న సేవలకు గాను అమెరికాలో అట్లాంటా నగరంలో జరుగుతున్న 18వ ఆట మహాసభల సందర్భంగా వెనిగళ్ళ రవి ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును అందుకోవటం చేతన ఫౌండేషన్ సేవకులుగా తామందరం గర్వపడుతున్నామన్నారు. ఇలాంటి మరెన్నో అవార్డులు వెనిగళ్ళ రవి అందుకోవాలని దాని కోసం వారి ఆదేశాలతో తమ అందరం పేదలకు అత్యున్నత సేవలను అందించడానికి కృషి చేస్తామని అన్నారు.

# అనారోగ్యంతో ఉద్యమ నాయకురాలు మృతి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– అనారోగ్యంతో ప్రముఖ ప్రతిఘటనోద్యమ, విప్లవోద్యమ నాయకురాలు రాధక్క అలియాస్ నిర్మల (86) మంగళవారం 9 గంటలకు హైదరాబాదు లో మృతి చెందిందని పలువురు టేకులపల్లి మండల న్యూ డెమోక్రసీ నాయకులు వేర్వేరు ప్రకటనలో విప్లవ జోహార్లు తెలిపారు. ఆమె గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని,ఆమె ఆరు దశాబ్దాలకు పైగా విప్లవోద్యమంలో సిపిఐ( ఎం.ఎల్) చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పనిచేశారన్నారు.గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఆమె ప్రముఖ పాత్ర వహించారన్నారు. కడదాకా పీడిత ప్రజల ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారని, సుదీర్ఘకాలం అజ్ఞాతవాసంలో గడిపారని, అతివాద మితవాదాలకి వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాటం చేశారన్నారు. విప్లవోద్యమంలో ఆమె వివిధ బాధ్యతలు వహించారని, ఆమె పైన ఈ ప్రభుత్వం అనేక కుట్ర కేసులు బనాయించిందని, సాధారణ కార్యకర్త నుండి కేంద్ర కమిటీ సభ్యురాలు వరకు విప్లవోద్యమంలో వివిధ బాధ్యతలు నిర్వహించారని, అటవీ ప్రాంతంలో గిరిజనుల మధ్య పనిచేశారని, దున్నే వానికే భూమి కొరకు పని చేశారన్నారు. సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితం గడిపారని, విప్లవఉద్యమంలో కొంతకాలం జైలు జీవితం కూడా గడిపారని, రాధక్క మృతికి సిపిఐ( ఎమ్.ఎల్) న్యూడేమెక్రసి మండల కమిటీ వినమ్రంగా జోహార్లు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యూడేమెక్రసి టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య. హర్ష్య, నోముల భానుచందర్, నర్సింగ్, తోటకూరి. సతీష్ లక్ష్మణ్ తదితరులు నివాళి అర్పించి సంతాపం తెలిపారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించిన సొసైటి చైర్మన్ మండె



చుంచుపల్లి,సూర్య (మేజర్న్యూస్ )– మండలపరిధిలోని విధ్యానగర్ కాలనీలో గల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కొత్తగూడెం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా గా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చందర్ శేఖర్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, పిసిసి సభ్యులు నాగసీతారాములు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా రాంబాబు, ఆళ్ల మురళి , కాంగ్రెస్ నాయకులు, శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గోన్నారు.

# చెల్లింపులు ఇక అన్ని ఆన్లైన్లోనే

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు రోజురోజుకు గణనీయంగా పెరుగుతుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి.భీకం సింగ్ తెలిపారు. సాంకేతికతంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగా వివిధ మాధ్యమాల ద్వారా ఆన్ లైన్ చెల్లింపులు సులభతరం చేసింది టీజీఎస్పీడీసీఎల్. ఇందులో భాగంగా మే నెలలో 71,865 గృహ వినియోగదారులు ఆన్–లైన్ ద్వారా రూ. 13.97 కోట్ల మొత్తాన్ని చెల్లించాలన్నారు. ప్రతి నెల ఆన్–లైన్ ద్వారా చెల్లింపులు 20% పెరుగుతుందని అన్నారు. టిజిఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్, వెబ్ సైట్, గూగుల్ పే, ఫోన్–పే, పే–టియం ద్వారా మీ నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లింపు చేయవచ్చు అని గంటల తరబడి లైన్ లో నిలబడి విద్యుత్ బిల్లులు చెల్లించే దాని కంటే కేవలం రెండు నిమిషాల వ్యవధిలో మీ యూ ఎస్ సి నెంబర్ ను నమోదు చేసి మీ బిల్లులు చెల్లింపు చేసుకోవచ్చు అన్నారు. విద్యుత్ బిల్లుల కేంద్రాలకు వెళ్లకుండా కేవలం మీ ఆండ్రాయిడ్ ఫోన్ తో మీ విద్యుత్ బిల్లులు పైన తెలిపిన వివిధ యాప్ ల ద్వారా చెల్లించవచ్చు అని తెలిపారు. తద్వారా చెల్లింపు సులభతరం అవుతుంది, కట్టిన డబ్బుల పూర్వ వివరాలు కూడా తెలుసుకోవచ్చు , రసీదు కూడా పొందటం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కొత్తగా బిల్లు పైనే క్యూ ఆర్ కోడ్ ను ముద్రించడం జరుగుతుందని మొదట ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్) గా వరంగల్ సర్కిల్ కేంద్రం లో మట్టెవాడ ఈఆర్ఓ పరిధిలో లో ప్రారంభించడం జరిగిందని, త్వరలో భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ లో కూడా ప్రారంభిస్తామని అన్నారు. మీకు అందించే బిల్లు పైనే క్యూ ఆర్ ముద్రించడం జరుగుతుందని ఆ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా మీ బిల్లు తాలూకు సంబంధించిన వివరాలు, చెల్లించవలసిన మొత్తం కనపడుతుందని తద్వారా వినియోగదారులు అట్టి మొత్తాన్ని చెల్లించవచ్చు అని అన్నారు. జనగాం సర్కిల్ టౌన్–2 సెక్షన్ పరిధిలో పూర్ణిమ కాలనీలోని వినియోగదారులకు(సెల్ఫ్ రీడింగ్) వారి కరెంట్ బిల్లులు వారే ఫోన్ లో తీసుకునే విధంగా అవగాహన కల్పించి వినియోగదారుల ఆదరణ పొందుతున్నారని, 100% సెల్ఫ్ రీడింగ్ కు వినియోగదారులే తీసుకుంటూ, అదే విధంగా బిల్లులు కూడా చెల్లిస్తున్నారని, వినియోగదారులకు కూడా 100 % సెల్ఫ్ రీడింగ్ పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భవిషత్తు మొత్తం డిజిటల్ పెమెంట్స్ ద్వారా నే అన్ని కార్యకలాపాలు సాగుతుంటాయని అన్నారు. వినియోగదారులు తమ నెలవారీ విద్యుత్ బిల్లులను ఆన్ లైన్ ద్వారా చెల్లించి గలరని కోరుచున్నామన్నారు.

# సింగరేణి సంస్థలో వయోపరిమితి పెంపు



**–హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టియుసి నాయకులు**

కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – సింగరేణి సంస్థలో కారుణ్య నియమాకాల్లో కార్మికులు వయోపరిమితి 35 సం: నుండి 40 సం: లకు పెంచుతూ యాజమాన్యం సోమవారం సర్క్యులర్ జారీచేయడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని ఐఎన్టీ యూసీ కార్యాలయంలో ఐఎన్టియుసి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్వీట్స్ పంచడం జరిగింది.అనంతరం నాయకులూ మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా వయోపరిమితి పెంపు కోసం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. వయోపరిమితి పెంచాలని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కార్మికుల పిల్లలకు వయోపరిమితి పెంచడం వల్ల చాలామందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చనే ఉద్దేశంతో ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ వయోపరిమితి పెంపు సమస్యను ఎన్నోసార్లు యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందన్నారు. అలాగే కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎన్నో దఫాలు చర్చలు జరిపి ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 సం: నుండి 40 సం:రాలు పెంచడంలో వారు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. దీనివల్ల వేలాదిమంది కార్మికుల పిల్లల లబ్ధి పొందే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఐఎన్టియుసి యూనియన్ ద్వారా ఇంకా ఎన్నో హక్కులను సాధించే అవకాశం ఉందని,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, సీనియర్ నాయకులు ఆల్బర్ట్, అభిషేక్, మహేష్ ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి,చిలక రాజయ్య,ఎం.డి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి,శనగరపు కుమార్, కే నట్రాజ్, శంకర్ బాబు సిహెచ్ సంగారావు ( సాగర్), కోటేశ్వరరావు, ఎం కొమురయ్య, నాగిరెడ్డి, సెక్రటరీ జెలి కిరణ్, సంపత్, రెడ్డి,పాష, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డిపెండెంట్ ల వయస్సు పెంపు

**–హర్షం వ్యక్తం చేసిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్**

కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – సింగరేణి లో పనిచేస్తూ మెడికల్ అన్ ఫిట్ అయిన, చనిపోయియిన కార్మికుల పిల్లలు కంపాసినేట్ ఎంప్లాయ్మెంట్ పొందుటకు గరిష్ట వయోపరిమితి ప్రస్తుతం ఉన్న 35 సంవత్సరముల నుండి 40 సంవత్సరములకు పెంచుతూ యాజమాన్యం సోమవారం సర్క్యులర్ జారీచేయదమైనదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధానకార్యదర్శి కె. రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా సింగరేణి లో వుద్యోగుల పిల్లలకు వయో పరిమితి 35 నుండి 40 సంవత్సరములకు పెంచాలని ఏఐటిలయూసి యాజమాన్యంపై వొత్తిడి తేవడం ఫలితంగా వయో పరిమితి పెంచుటకు యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ గౌరవద్యక్షులు కూనంనేని సాంబశివరావు కృషి కూడా ఇందుకు తోడ్పడిందని వారు తెలిపారు. గతంలో సింగరేణి లో 35 సంవత్సరాలు దాటిన కార్మికుల అనేక మండి పిల్లలకు ఉద్యోగాలు నిరాకరించడం జరిగిందని ఈ తీవ్రతను గమనించిన ఏఐటియూసి కార్మికుల కష్టాలను తొలగించుటకు చేసిన కృషి ఫలితమే డిపెండెంట్ల గరిష్ట వయోపరిమితి పెంపుకు దోహద పడిందని వారు తెలిపారు.



# సింగరేణి వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

**-డిపెండెంట్ల గరిష్ట వయో పరిమితి 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంపు**
**-సింగరేణిలో అమలైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ**
**-తక్షణమే లబ్ధి పొందనున్న దాదాపు 300 మంది నిరుద్యోగులు**
**-2018 మార్చి నుండి వర్తింపు:**
**-సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండి ఎన్ బలరామ్**




కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా వయో పరిమితి నిబంధన వల్ల వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ విషయంపై కూలంకశంగా చర్చించి సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుండి ఈ గరిష్ట వయోపరిమితి సడలింపు స్కీంను వర్తింపజేస్తున్నామని తెలియజేశారు. దీనివల్ల 2018 నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరనుందన్నారు. అలాగే రానున్న రోజుల్లోనూ మరింత మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గరిష్ట వయో పరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసం దొంగ ధ్రువీకరణ పత్రాలతో తప్పుడు మార్గాలను ఆశ్రయించడం జరుగుతోందని.. దాని వల్ల విజిలెన్స్ కేసులను ఎదుర్కోవడంతోపాటు వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ ను కోల్పోతున్నారని, వయో పరిమితి పెంపు వల్ల తప్పుడు మార్గాలను ఆశ్రయించబోరని పేర్కొన్నారు.

-పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి

సింగరేణి సంస్థలో పనిచేస్తూ ఎవరైనా కార్మికుడు లేదా ఉద్యోగి మృతి చెందినట్లయితే ఆయన స్థానంలో అతని వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తుంటారు. అలాగే అనారోగ్య కారణాల రీత్యా ఉద్యోగానికి అనర్హులుగా మెడికల్ బోర్డు ప్రకటించిన కార్మికుల వారసులకు కూడా సింగరేణి సంస్థ బదిలీ వర్కర్ గా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది .అయితే ఈ రెండు విభాగాల్లోనూ వారసుల కనిష్ట వయసు 18 సంవత్సరాలుగాను గరిష్ట వయసు 35 సంవత్సరాలుగా పేర్కొనడం జరిగింది. కరోనా సమయంలో దాదాపు రెండేళ్లపాటు మెడికల్ బోర్డు నిర్వహించని కారణంగా కొంతమంది వారసులు గరిష్ట వయోపరిమితిని దాటిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు డిపెడెంట్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుండి 40 ఏళ్లకు పెంచాలని ఎంతోకాలంగా యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. కొంతమంది కార్మికులు మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయినప్పటికీ. వారి వారసుల వయసు 35 సంవత్సరాలు దాటడంతో ఉద్యోగం పొందే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితి కొన్ని కుటుంబాలలో చోటు చేసుకోవడంతో, ఆ కుటుంబాల వారసులకు ఉద్యోగం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇటీవల హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో 441 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సభా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గరిష్ట వయోపరిమితి 40 ఏళ్లకు పెంచాలని, కార్మికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సింగరేణి యాజమాన్యంతో జరిగిన సమీక్ష సమావేశాల్లో ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సంస్థ ఛైర్మన్ , ఎండి ఎన్. బలరామ్ ను ఆదేశించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం గరిష్ట వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు సోమవారం సాయంత్రం విడుదల చేయడం జరిగింది.

-అర్హులకు వెంటనే ఉద్యోగాలు : సి అండ్ ఎండీ ఎన్. బలరామ్

40 ఏళ్లకు సవరించబడిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని సంస్థ ఛైర్మన్ శ్రీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. 2018 , మార్చి 9వ తేదీ నుండి ఈ స్కీం అమల్లోకి వస్తుందన్నారు. దీనికోసం సంబంధిత ఏరియాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తం సొమ్ము తీసుకున్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పొందినవారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పాత గరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందలేని, ఎటువంటి సెటిల్మెంట్ జరగని కేసులకు మాత్రమే ఈ కొత్త స్కీం అమలవుతుందని పేర్కొన్నారు.

-కార్మికులు.. కార్మిక సంఘాల హర్షం

తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గరిష్ట వయోపరిమితి పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించినందుకు సింగరేణి కార్మికులు తమ హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజా పాలనలో కూడా అనేకమంది ఈ విషయంపై దరఖాస్తు పెట్టుకున్నామని, తమ విజ్ఞప్తులను మన్నించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా దీనిపై తమ హర్షం ప్రకటించారు.

## జనరల్ మేనేజర్ ను కలిసిన జిఎం ఆఫీస్ పిట్ కమిటీ

కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం ఏరియాలోని సమస్యలను ఫిట్ కార్యదర్శి సి. హెచ్.సంఘరావు(సాగర్), ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ రజాక్ సమక్షంలో జనరల్ మేనేజర్ శాలెం రాజు కు వివరించడం జరిగింది. జిఎం మాట్లాడుతూ ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ , ఫిట్ కమిటీ నాయకులకు వారు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేయుచున్న ఉద్యోగుల సమస్యలను ఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎం ఆఫీస్ ఫిట్ కార్యదర్శి సిహెచ్ సంఘరావు,(సాగర్),అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి లక్ష్మణరావు, ఎం.డి సత్తార్ పాషా (వర్క్ షాప్),ఐఎన్టియుసి నాయకులు అశోక్,ఎస్.కె. ఆలం,ఎస్.సత్యనారాయణ, గుత్తుల రవి, వినయ్, అరవింద్, కిషోర్, రమణ, లక్ష్మీనారాయణ, రామచందర్, ఎండి అబ్దుల్ రెహ్మాన్, శారద, పూలమ్మ, ఫిట్ కమిటీ మెంబర్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మొర్రేడు రెండవ వంతెనకు ఇరుపక్కల సర్వీస్ రోడ్ నిర్మించాలి



లక్ష్మీదేవిపల్లి ,సూర్య(మేజర్ న్యూస్) - పట్టణపరిధిలోని మొర్రేడు రెండవ వంతెన నిర్మాణం వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్, సీపీఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వంతెనకు ఇరుపక్కల సర్వీస్ రోడ్ నిర్మించాలని, డ్రెయిన్స్ నిర్మించాలని, రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు పోల్స్ ని తొలగించాలని ఈ పనులన్నీ వెంటనే ప్రారంభించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన జాతీయ రహదారుల అధికారులను కోరారు. సర్వీస్ రోడ్లు 7 మీటర్లకు తగ్గకుండా ఉండాలని ఈ పనులు పూర్తయిన తర్వాతనే రెండవ వంతెన మీద వాహనాలు వెళ్లే విధంగా ఉండాలని, అప్పటివరకు రెండవ వంతెన మీద వాహనాలు వెళ్లకుండా నిలిపివేయాలని, ముర్రెడు రెండవ వంతెన మీద ఫుట్పాతులు నిర్మించాలని సర్వీస్ రోడ్డు ని మసీదు కాంప్లెక్స్ వరకు పెంచి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అధికారులు యుగంధర్, శైలజ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా స్థానికలు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు భోక్సిం వీరయ్య మృతి బాధాకరం

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన, సిపిఐ మండల సీనియర్ నాయకులు, భోక్సిం వీరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు మంగళవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి అరుణ పతాకం పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి, అనంతనేని సురేష్ , ఎఐటియూసి జిల్లా కార్యదర్శి, వేల్పుల మల్లికార్జున్,సిపిఐ అశ్వాపురం మండల సహాయ కార్యదర్శి, కొండపర్తి ప్రసాద్,ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపెల్లి పవన్ సాయి,ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు,సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహనరావు, మణుగూరు సిపిఐ మండల నాయకులు, కనితం సత్యం, ప్రజాప్రతినిధులు,సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.